
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
శుక్రవారం 04, ఏప్రిల్ 2025 పేజీలు - 8

# ఆలయంలో విశేష పూజలు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పుణ్య క్షేత్రంలో గురువారం నిత్య ఆరాధనలు శాస్త్ర యుక్తంగా సాగాయి. హరిహరులను ఆరాధిస్తూ మొక్కులు చేపట్టారు. వేకువజామున సుప్రభాతం చేసి పూజారులు హారతి నివేదించారు. ఉత్సవమూర్తులకు అభిషేకించి అర్పించారు. వేదమంత్రాలతో ఆలయంలో సుదర్శన నారసింహ హెూమం చేపట్టారు. విశ్వక్సేన ఆరాధనతో నారసింహ కళ్యాణం చేశారు. చరమూర్తుల మందిరంలో రామలింగేశ్వర స్వామిని కొలుస్తూ అభిషేకం చేశారు. పాత గుట్టలో నిత్యారాధనలు కల్యాణోత్సవ పర్వాలు జరిగాయి.

### దివిస్ సంస్థ ఆధ్వర్యంలో

# ఆర్వో వాటర్ ప్లాంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం





వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని గోకారం గ్రామంలో దివిస్ లేబరేటరీస్ లిమిటెడ్ ఆధ్వర్యంలో 16 లక్షల రూపాయల వ్యయంతో ఆర్వో వాటర్ ప్లాట్‌ను ఏర్పాటు చేశారు. గురువారం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఆర్వో ప్లాంట్‌ను, భవనంను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దివిస్ సంస్థ గోకారం గ్రామ అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్నందుకు దివిస్ వారిని అభినందించారు. అంతేకాకుండా దివిస్ చేస్తున్న సేవలను కొనియాడారు. ఈఆర్వో వాటర్ ప్లాంట్‌ను గోకారం గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రజలు స్వచ్ఛమైన తాగునీరును తీసుకొని ఆరోగ్యవంతులుగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి సాయికుమార్, మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజ్, మార్కెట్ డైరెక్టర్ గుండు దానయ్య పాలకూర్ల వెంకటేశం, పాండు, నరేష్ గౌడ్, దివిస్ ప్రతినిధి సాయి కృష్ణ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పల్లె నిద్రలో పాల్గొన్న ఏఎస్పి మౌనిక

### - కొండమల్లేపల్లి మండలం చెన్నంనేనిపల్లిలో పల్లె నిద్ర

### - కేసులు, చట్టాలు, విలేజ్ పోలీసింగ్ వ్యవస్థ పట్ల ప్రజలకు అవగాహన

కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : కొండమల్లేపల్లి మండలం చెన్నంనేనిపల్లి గ్రామంలో బుధవారం రాత్రి దేవరకొండ ఏఎస్పి మౌనిక పల్లె నిద్రలో పాల్గొన్నారు. పోలీసింగ్ భద్రత, కేసులు, చట్టాల పట్ల ప్రజలకు ఏఎస్పీ అవగాహన కల్పించారు. ఈనెల 5వ తేదీన నల్గొండలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన జాబ్ మేళాను వినియోగించుకోవాలని నిరుద్యోగులను కోరారు. పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న జాబ్ మేళాలో నిరుద్యోగులు అత్యధిక సంఖ్యలో పాల్గొనేలా తల్లిదండ్రులు కృషి చేయాలని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో విలేజ్ పోలీస్‌ను ఏర్పాటు చేశామని, గ్రామస్తులు ఏమైనా సమస్యలు ఉంటే విలేజ్ పోలీస్‌ను సంప్రదించాలని సూచించారు. ఎప్పటికప్పుడు గ్రామస్తులు అప్రమత్తతో కూడి ఉండాలని, అపరిచితులు ఎవరైనా ఎదురైనప్పుడు పోలీసులకు వెంటనే సమాచారం అందించాలని గ్రామస్తులు సూచించారు. చట్టాల పట్ల, ఎస్సీ ఎస్టీ కేసులపై అవగాహన కల్పించారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదివి గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని, మాదక ద్రవ్యాలు మద్యం ఇతర వ్యసనాలకు యువత అలవాటు కాకుండా జాగ్రత్తలను తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొండమల్లేపల్లి ఎస్సై రామ్మూర్తి, మాజీ ఎంపీపీ రేఖా శ్రీధర్ రెడ్డి, గ్రామ



మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు అశ్విన్ రెడ్డి, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు వన మైసమ్మ అనుగ్రహం పొందాలి

వివరాలు 8లో

### - నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

### ఆరు గ్యారంటీలను అమలు చేయాలని నిరసనగా

# బిజెపి ఆధ్వర్యంలో కొనసాగుతున్న దరఖాస్తుల స్వీకరణ



మునుగోడు, మేజర్‌న్యూస్ : ఆరు గ్యారంటీలను అమలు చేయాలని నిరసనగా బిజెపి ఆధ్వర్యంలో మునుగోడు మండలంలో దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతుంది. రాష్ట్రంలో ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు ఇప్పటి వరకు ఏ ఒక్కటి నెరవేర్చలేదని మునుగోడు మండల అధ్యక్షులు పెంబళ్ల జానయ్య ఆరోపించారు. గురువారం భారతీయ జనతా పార్టీ కార్యక్రమ ఇంచార్జి చోల్లేటి బ్రహ్మాచారి ఆధ్వర్యంలో మండలంలోని రత్తిపల్లి, జక్కలి వారి గూడెం గ్రామ బూత్ అధ్యక్షుల సారథ్యంలో లబ్ధిదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ మహిళలకు మహాలక్ష్మి పథకం 2500, వృద్ధులకు 4000 రూపాయలు, చదువుకునే విద్యార్థులకు స్కూటీలు, పెళ్లయిన ఆడపడుచులకు తులం బంగారం ఇస్తామని చెప్పి ఇవ్వలేదని విమర్శించారు. రైతులకు రైతు భరోసా, 2 లక్షల లోపు కాని రైతులు ఎంతోమంది ఉన్నారన్నారు. ఈ హామీలు నెరవేర్చేంతవరకు ప్రజల నుంచి తీసుకున్న దరఖాస్తులను స్థానిక తహసీల్దార్‌కి జిల్లా కలెక్టర్‌కి భారతీయ జనతా పార్టీ మునుగోడు మండల కమిటీ ఆధ్వర్యంలో అందజేయడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ పగిళ్ల బిక్షం, జిల్లా అధికార ప్రతినిధి మాధగోని నరేందర్ గౌడ్, నియోజకవర్గ ప్రచార కార్యదర్శి బొబ్బిలి బండారు యాదయ్య, మండల ప్రధాన కార్యదర్శి అక్కినపల్లి సతీష్, మండల ఉపాధ్యక్షులు ఏర్పుల క్రాంతి కుమార్, దళిత మోర్చా మండల అధ్యక్షులు పందుల యాదయ్య, ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు బైకానీ లింగస్వామి, సీనియర్ నాయకులు జిట్టగోని పరమేష, కిసాన్ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి కొండ మల్లేష్ యాదవ్, ఓబీసీ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి నెల్లికంటి రమేష్ యాదవ్, బూత్ అధ్యక్షులు జక్కల కృష్ణ, నెల్లికంటి గణేష్, పోలే వెంకటేశ్వర్లు, జక్కలి సందీప్, ఆవుల మహేందర్, జక్కలి రాకేష్, జక్కల మహేష్, జక్కలి నవీన్, రాసమల్ల సైదులు, పిట్టల రాములు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహెూత్సవానికి ఎమ్మెల్యేకి ఆహ్వానం



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో ఈనెల 6న నిర్వహించే శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహెూత్సవానికి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి గురువారము దేవాలయ అధ్యక్షుడు కడవేరు వెంకటేశం మరియు ధర్మకర్తల మండలి ఆహ్వాన పత్రికను అందజేసి స్వామి వారి కళ్యాణ మహెూత్సవానికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు తడక వెంకటేశం ,పట్టణ అధ్యక్షుడు భారత లవ కుమార్, కొట్టం కరుణాకర్ రెడ్డి దేవాలయ ఉపాధ్యక్షుడు భోగ విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి సీత కృష్ణ, కార్యదర్శి దోర్నాల శ్రీనాథ్ ,సహాయ కార్యదర్శి ముసునూరి యాదగిరి, కోశాధికారి దోర్నాల కరుణాకర్, ధర్మకర్తలు ముదిగొండ యాదగిరి, మిరియాల వెంకటేశం ,రవ్వ లక్ష్మణ్, కేమ విష్ణుమూర్తి , వేముల ఆనంద్, గుండు బాల నరసింహ, విగ్నేశ్వర్, వల్లందాసు శోభ ,సకినాల జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధికి 50 వేల విరాళం

## కిషన్ రెడ్డిని అభినందించిన పోలేపల్లి రాంనగర్ గ్రామ ప్రజలు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : పోలేపల్లి రాంనగర్ పరిధిలో ఉన్న శ్రీ వనమైసమ్మ దేవాలయానికి ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమము జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆమనగల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బట్టు కిషన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. అనంతరం శాలువాతో ఘనంగా సత్కరించారు. తక్షణమే వన మైసమ్మ దేవాలయాభివృద్ధికి 50వేల రూపాయలు విరాళం ప్రకటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ సిద్ధగోని కృష్ణ గౌడ్, మాజీ ఎంపీటీసీ మునికుంట్ల శేఖర్ గౌడ్, కొప్పుల జంగయ్య గౌడ్, దొంత మోని శేఖర్ గౌడ్, ఈరటి శేఖర్ యాదవ్, చింతపల్లి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మునికుంట్ల శేఖర్ గౌడ్, కొలుకులపల్లి గ్రామ మాజీ కోషన్స్ సభ్యులు మారంపల్లి సోమయ్య, పోలేపల్లి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

## డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి



వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని ఆరూరు గ్రామానికి చెందిన మన్యం లింగయ్య గుండెపోటుతో మృతి చెందగా మృతుని కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ మాజీ ఉప సర్పంచ్ సుక్క ముత్యాలు కే.కరుణాకర్ సెట్ మత్స్యగిరి గుట్ట డైరెక్టర్, డి.అంజయ్య చారి, ఎం.ముత్యాలు పాల సంఘం డైరెక్టర్ బి శ్రీశైలం పాల సంఘం డైరెక్టర్,ఆర్ సత్తయ్య సిహెచ్ శ్రీనివాస్ కే నరేష్ పి సంపత్ జి లక్ష్మణ్ మర్రి నరసింహ యం మొగులయ్య ఏ స్వామి ఎండి షరీఫ్ వెలిమినేటి పెంటయ్య కె కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాల సంత వేలం

నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని మిర్యాల గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించే వారపు సంత వేలంపాటను గురువారం నిర్వహించినట్లు మండల అభివృద్ధి అధికారి,మిర్యాల గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి పి. సునీత తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2025-2026 సంవత్సరానికి గాను వేలంపాట నిర్వహించగా వేలంపాటలో అత్యధికంగా 12,63,000 రూపాయలు పాట పాడి గ్రామానికి చెందిన వేల్పుల లింగయ్య తండ్రి పాపయ్య సంత వేలం హక్కులను కైవసం చేసుకున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అనిల్, తుంగతుర్తి ఇన్చార్జ్ సిఐ రఘువీర్ రెడ్డి, స్థానిక ఎస్సై మహేంద్రనాథ్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వనమైసమ్మ దేవాలయంలో

# ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే బాలునాయక్

చింతపల్లి, మేజర్‌న్యూస్ : ఆలయాల అభివృద్ధికి తెలంగాణ ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. గురువారం పోలేపల్లి రాంనగర్ శ్రీ వన మైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పోలేపల్లి రాంనగర్ గ్రామస్తుల ఆహ్వానం మేరకు జాతర, గజ స్థంభ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యేని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన అన్నారు. వనమైసమ్మ దేవాలయం ఆలయ కమిటీ చైర్మన్ సిద్ధగోని కృష్ణ గౌడ్, మాజీ ఎంపీటీసీ శేఖర్ గౌడ్, మాజీ సర్పంచ్ జంగయ్య గౌడ్, బ్రహ్మచారి, శేఖర్, యాదయ్య, మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, అంగిరేకుల గోవర్ధన్, మాజీ జెడ్పిటిసి హరినాయక్, నరసింహ, మాజీ ఎంపీటీసీ వసంత్ నాయక్, ఈరేటి శేఖర్, మదార్, సుమన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ పార్టీల నాయకులు, పోలేపల్లి రాంనగర్ ప్రజలు, సమీప గ్రామాల ప్రజలు తదితరులు ఉన్నారు.



వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నప్రసాదము ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ కృష్ణ గౌడ్ మాట్లాడుతూ పోలేపల్లి రాంనగర్ ప్రజల ఆశీర్వాదంతో, దాతల సహకారంతో ఇట్టి జాతర ఉత్సవాలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఆలయ అభివృద్ధికి ఎమ్మెల్యే, గ్రామ పెద్దలు, దాతలు సహకరించాలని ఆయన కోరారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామంలో బుధవారం రాత్రి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కౌడన్య యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి పారిజాత నర్సింహ గౌడ్ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు నాతి వెంకటరామయ్య గౌడ్, బిఆర్ఎస్ మండల నాయకుడు నాతి శ్రీను గౌడ్, అంతటి సత్తయ్య గౌడ్, అంతటి శ్రీనివాస్ గౌడ్, నాతి శ్రీనివాస్ గౌడ్, నాతి గోపాల్ గౌడ్,నాతి స్వామి గౌడ్, నాతి విజయ్ గౌడ్ పోలగోని విజయ్ గౌడ్, అంతటి నరేష్ గౌడ్, పోలగోని శివ గౌడ్ అంతటి సురేష్ గౌడ్ యువజన సంఘం నాయకుడు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్‌లో వక్ఫ్ బిల్లును ప్రవేశపెట్టిన

# నరేంద్ర మోడీకి పాలాభిషేకం

కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : 30 సంవత్సరాల వక్ఫ్ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టిన నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలుపుతూ కొండమల్లేపల్లి మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో నరేంద్రమోడీకి ఘనంగా పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మాజీ ఎంపిటిసి చనగొని శివ గౌడ్, జంగిటి మల్లేష్ యాదవ్, కుంభం గిరి, పాక నాగేష్, వరికుప్పల వెంకటయ్య, అంజి యాదవ్, గోపి, జహీర్ ఎండి, గంట శీను, లక్ష్మణ్ బావజీ, జనార్ధన్, చందర్ నాయక్, బాబులాల్, సయ్యద్, నాగేష్, రవి ఇతరులు పాల్గొన్నారు.



## ఎన్నికల హామీ మేరకు అర్హులైన

# మహిళలందరికీ 2500 ఇవ్వాలని బిజెపి డిమాండ్



చండూర్, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీలలో భాగంగా ఆసరా పెన్షన్లు 4000 రూపాయలు, మహాలక్ష్మి పథకం ద్వారా అర్హత కలిగిన మహిళలందరికీ ప్రతినెలా 2500 రూపాయలు ఇవ్వాలని బిజెపి మున్సిపల్ అధ్యక్షులు పందుల సత్యం గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నోటికొచ్చిన హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం పదిహేను నెలల గడుస్తున్నా ఏ ఒక్క హామీ కూడా సంపూర్ణంగా అమలుచేయక పోవడం సిగ్గుచేటని తీవ్రంగా విమర్శించారు. మున్సిపల్ పరిధిలోని 1వ వార్డు, 7వ వార్డులలో అర్హత కలిగిన పెన్షన్ దారులు, మహిళల నుండి దరఖాస్తులను స్వీకరిం చారు. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో అర్హులందరితో కలిసి తహశీల్దార్ కార్యాలయం ఎదుట త్వరలో ధర్నా నిర్వహిస్తామని ప్రకటించారు. మోసపూరిత వాగ్దానాలతో అధికారం చేపట్టి, మొండి చెయ్యి చూపెడుతున్న కాంగ్రెస్ పాలనపైన ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని, రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబీసీ మోర్చ అధికార ప్రతినిధి కోమటి వీరేశం, జిల్లా కౌన్సిల్ సభ్యులు భూతరాజు శ్రీహరి, 214 బూత్ అధ్యక్షులు బోడ ఆంజనేయులు, పార్టీ ఉపాధ్యక్షులు చెనగాని శేఖర్, తోకల రవీందర్, గన్నవరం నాగరాజు, భూతు ప్రధాన కార్యదర్శి కల్లెట్ల నాగరాజు, తేజ పాల్గొన్నారు.

# మండల మహిళా సమైక్యలో ఎన్నుకున్న నూతన కమిటీ

గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గురువారం గుర్రంపోడు మండలంలోని మహిళా సమాఖ్యకు సంబంధించి కొత్త కమిటీని ఎన్నుకోవడం జరిగింది.



39 సంఘబంధాలకు 30 సంఘ బంధాలు ఎన్నికకు హాజరైనారు. మాజీ అధ్యక్షురాలి తరి ఉమా అధ్యక్షతన నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కమిటీని ఏర్పాటు చేయుటకు ప్రత్యేకంగా డిఎంజి సత్తయ్య హాజరైనారు. నూతనంగా ఏర్పాటు చేయబడిన కమిటీ వివరాలు అధ్యక్షురాలు చామ్లెడు సంఘ బంధం పర్సనబోయిన నవ్య, కార్యదర్శి గుర్రంపోడ్ సంఘ బంధం నక్కెనబోయిన చందన, కోశాధికారి కొప్పోలు సంఘ బంధం పల్లె పావని, ఉపాధ్యక్షురాలు ం చింతగూడెం సంఘ బంధం బుడిగపాక నవ్య, సంయుక్త కార్యదర్శి పల్లెపహాడ్ సంఘ బంధం గోగు రేణుక, ఈ కార్యక్రమంలో ఏ.పీ.ఎం యాదయ్య, సీసీలు శేఖర్, రాజేశ్వరి, అకౌంటెంట్ పద్మ, ఆపరేటర్ సంధ్యారాణి, పాల్గొనడం జరిగింది.

# చాట్ల ముత్తయ్య మృతి బాధాకారం



మోతే, మేజర్‌న్యూస్ : బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు చాట్ల మధు తండ్రి చాట్ల ముత్తయ్య మరణించగా వారి పార్థివదేహానికి పూలదండ చేసి నివాళులర్పించిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ఏలూరి వెంకటేశ్వర్లు మోతే మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శీలం సైదులు యాదవ్, మిక్కిలిని సతీష్, మండల యూత్ అధ్యక్షులు షేక్ జానీ బాష, రావిపహాడ్ మాజీ సర్పంచ్ శ్యామలేటి కోటేష్, బిఆర్ఎస్వి మండల అధ్యక్షుడు దోసపాటి నరేష్, పట్వారి లింగయ్య, కుక్కుడపు భిక్షం, పొడపంగి వేణు, చాట్ల ప్రభంజన్, చిట్లంకి, వెంకన్న, కలకొండ, చంటి, బత్తెం, నవీన్, పెరుగు లింగయ్య, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పిడుగుపాటుకు పాడి గేదె మృతి



రాజపేట, మేజర్‌న్యూస్ : మండల వ్యాప్తంగా గురువారం సాయంత్రం ఉరుములు మెరుపులతో కూడిన అకాల వర్షానికి పిడుగుపడి మండల పరిధిలోని కాశే గూడేనికి చెందిన రైతు షేక్ మౌలానాకి చెందిన పాడి గేదే మృతి చెందింది. గేదె మృతితో రూ.1లక్ష 40 వేల నష్టం వాటిలిందని బాధిత రైతు తెలిపాడు.ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతు కోరాడు.

## యువతేజం మెగా జాబ్ మేళాకు రత్తిపల్లిలో

# నిరుద్యోగుల నుంచి విశేష స్పందన

## – మాజీ సర్పంచ్ మాధగోని రాజేష్ గౌడ్ ఆధ్వర్యంలో పేర్లు నమోదు


మునుగోడు, మేజర్‌న్యూస్ : నిరుద్యోగ యువతీ యువకుల కోసం నల్లగొండ జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ సారథ్యంలో ఈ నెల 5 శనివారం యువతేజం మెగా జాబ్ మేళాను జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహిస్తున్నారు. ఇట్టి జాబ్ మేళాకు మునుగోడు ఎస్సై ఇరుగు రవి ఆదేశానుసారం గురువారం రత్తిపల్లి గ్రామం పోలీస్ అధికారి ఏఎస్ఐ వెంకటేశ్వర్లు నిరుద్యోగులు నుంచి దరఖాస్తులను స్వీకరించారు. గ్రామ మాజీ సర్పంచ్ మాధగోని రాజేష్ గౌడ్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువత యువకులు సుమారు 40 మంది ఇంటర్, డిగ్రీ, మరియు డిప్లమా చదివిన విద్యార్థులు జాబ్ మేళాకు వెళ్లడానికి తమ పేర్లను నమోదు చేసుకున్నారు.ఈ సందర్భంగా రాజేష్ గౌడ్ మాట్లాడుతూ యువతేజం మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈనెల 5న నల్గొండ జిల్లా కేంద్రంలో పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ లో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించే మెగా జాబ్ మేళా వెళ్ళడానికి రత్తిపల్లి గ్రామం నిరుద్యోగుల నుంచి విశేష స్పందన లభించింది అన్నారు నిరుద్యోగులకు చక్కటి సువర్ణ అవకాశం జిల్లా ఎస్పీ కల్పించడం హర్షణీయం అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.



## నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేటు ఆసుపత్రుల

# మెడికల్ షాపుల మీద చర్యలు తీసుకోవాలి

## డివైఎఫ్ఐ జిల్లా సహాయక కార్యదర్శి కట్ట లింగస్వామి



మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు మండల కేంద్రంలో ప్రైవేటు ఆసుపత్రులు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయని, ఏలాంటి నిబంధనలు పాటించకుండా ఆసుపత్రులు, మెడికల్ షాపులు యదేచ్ఛగా నడుపుతున్నారని డివైఎఫ్ఐ జిల్లా సహాయక కార్యదర్శి కట్ట లింగస్వామి ఆరోపించారు. నిబంధనలకు వ్యతిరేకంగా నడుస్తున్న ఆసుపత్రులపై, మెడికల్ షాపులపై చర్యలు తీసుకోవాలని స్థానిక మండల వైద్యాధికారి ఏకే మాధురికి గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఆర్ఎంపీ డాక్టర్స్ వాళ్ళు పరిమితిని మించి రోగులకు ఎంబిబిఎస్ డాక్టర్స్ లాగ చికిత్సలు అందిస్తున్నారని ఆరోపించారు. డాక్టర్స్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మెడికల్ షాప్ వాళ్లు రోగులకు మందులను ఇస్తున్నారని, మెడికల్ షాపు వారే డాక్టర్స్‌గా అవతారమెత్తి రోగులకు చికిత్సలు చేస్తున్నటువంటి పరిస్థితి మండలంలో యదేచ్ఛగా నడుస్తుందన్నారు. ఆసుపత్రి పేరు లేకుండా డాక్టర్స్ రోగులకు మందుల చిట్టి తెల్ల కాగితంపై రాసిస్తున్నారని, దీనివల్ల రోగి చికిత్స వికటించి చనిపోయిన కూడా ఎక్కడ చికిత్స పొందారనే విషయం బయటకి తెలియకుండా గోప్యంగా ఉంచడానికి ఆస్పత్రుల నిర్వాహకులు మెడికల్ షాపుల యాజమాన్యాలు కుట్రపూరితమైనటువంటి చర్యలకు పాల్పడుతున్నాయని ఆరోపించారు. ఆస్పత్రుల మీద మెడికల్ షాపుల మీద అధికారులు చర్యలు తీసుకోకపోతే రానున్న రోజుల్లో డివైఎఫ్ఐగా అనేక ఉద్యమాలు నిర్వహిస్తామని మెడికల్ మాఫియాను తరిమికొట్టే వరకు తమ పోరాటాలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు బొడ్డుపల్లి నరేష్, యాసరాని వంశీకృష్ణ, ఉపాధ్యక్షులు కట్ట వెంకన్న, మండల కమిటీ సభ్యులు మలిగే శివ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి క్రీడల్లో గెలుపొందిన వారికి సన్మానం

కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడలో ఇటీవల జరిగిన విశ్రాంత ఉద్యోగుల రాష్ట్రస్థాయి క్రీడా, సాహిత్య, సాంస్కృతిక ఉత్సవాలలో టెన్ని కాయిట్ పోటీలలో ప్రథమ బహుమతి సాధించిన కోదాడ పట్టణ నివాసి సిరంగి నరసింహారావు, మరియు పాటల పోటీలలో తృతీయ బహుమతి పొందిన నాగుబండి శ్రీనివాసరావులను సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మహిళ సంఘం అధ్యక్షురాలు గరినే ఉమా మహేశ్వరి శ్రీధర్,ప్రధాన కార్యదర్శి కేఎస్ కిట్టి పార్టీ అధ్యక్షురాలు ఓరుగంటి విజయలక్ష్మి పాండు ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కిట్టి పార్టీ సభ్యులు నాగు బండి పురుషోత్తం, డోగుపర్తి హైమావతి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ఐకేపీ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

## డీఆర్‌డీవో శేఖర్‌రెడ్డి





కనగల్, మేజర్‌న్యూస్ : ఐకేపి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని డీఆర్‌డీఓ శేఖర్‌రెడ్డి అన్నారు.మండలంలోని వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన కనగల్,పర్వతగిరి,తుర్కపల్లి,గౌరారం, దోరేపల్లి,పగిడిమర్రి, కురంపల్లి, రాంచంద్రాపురం, బుడుమార్లపల్లి, అమ్మగూడేం, బచ్చన్నగూడేం, మదనాపురం, పొనుగోడు,శాబ్దులాపురం 14 ఐకేపీ కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ రైతులు ప్రభుత్వం కల్పిస్తు మద్దతు ధర క్వింటాళులు రూ.2,320,బీగ్రెడ్ రకంకు 2,300 చెల్లిస్తుందన్నారు. రైతులు నేరుగా తమ వ్యవసాయ క్షేత్రాల్లోనే ధాన్యంను ఎండబెట్టుకుని కేంద్రాలకు తరలించి సీరియల్ ప్రకారం కాంటా వేసుకోవాలని సూచించారు.కొనుగోలు నిర్వహకులు పారదర్శకత పాటించాలని, నిర్వహకులు రైతుల వద్దనుంచి ఎలాంటి వసులుకు పాల్పడిన చర్యలు తప్పవన్నారు. అమాలీలు ఎలాంటి సమస్యలు ఉన్న అధికారుల దృష్టికి తీసుకరావలన్నారు. రైతులు నిర్వహకులకు,హమాలీలకు సహకరించాలన్నారు. రైతులకు సన్న ధాన్యంకు రూ.500 బోనస్ ఇస్తుందన్నారు. అనంతరం కనగల్ గ్రామంలోని ప్రభుత్వ ఛౌకధరల దుఖానంలో సన్నబియ్యంను ఆయన ప్రారంభించారు. అక్కడే ఉన్న దివ్యాంగుడు ఎరుకల ముత్తయ్యతో మాట్లాడుతూ సన్నబియ్యం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను వివరించాడు.అర్హులై ప్రతి ఒక్కరి సన్నబియ్యం అందిస్తామన్నారు.కార్యక్రమంలో కిసాన్‌సెల్ జిల్లా కన్వీనర్ గోలి జగాల్‌రెడ్డి, ఎపీఎం హరి,మాజీ జడ్పీటీసి నర్సింగు శ్రీనివాస్‌గౌడ్,మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, తహాసీల్దారు పద్మ,సీసీలు వసంత,విజయ,ప్రభాకర్,సీఆర్పీ జానకి, ఐకేపీ కేంద్రాల నిర్వహకులు, సంఘబంధ అద్యక్ష కార్యదర్శులు పాల్గోన్నారు.

## ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో

# ఆర్థిక సహాయం అందజేత

కోదాడ, మేజర్‌న్యూస్ : సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మహిళా సభ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం కోదాడ శివారు ప్రాంతమైన తమ్మర గ్రామంలోని సుందరయ్య కాలనీలో ఇటీవల కాలంలో ఆక్సిడెంట్‌కు గురి అయి అనారోగ్యంతో బాధపడుతున్న అప్పన రామారావుకు 25,116 రూపాయల నగదు, 25. కేజీల బియ్యం పలువురు దాతల సహకారంతో బాధితునికి గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా ఆర్య వైశ్య మహిళా సభ అధ్యక్షురాలు గరిణే ఉమా మహేశ్వరి శ్రీధర్, ప్రధాన కార్యదర్శి ఓరుగంటి విజయలక్ష్మి పాండు వాసవి క్లబ్ కోదాడ అధ్యక్షులు సేకు శ్రీనివాసరావు,అవోపా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇరుకుల్ల చెన్నకేశవరావు, జిల్లా మహిళా సభ ఉపాధ్యక్షురాలు డోగుపర్తి హైమావతి శ్రీనివాసరావు, స్వాతి, అన్నం జయ, దివ్వెల సుప్రియ, అనిల్ కుమార్ పాల్గొన్నారు.



# దొడ్డి కొమురయ్య 98వ జయంతి వేడుకలు



వలిగొండ, మేజర్‌న్యూస్ : పట్టణ కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు తొలి అమరుడు దొడ్డి కొమురయ్య కురుమ 98వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని పూలమాల వేసి ఎమ్మెల్యే మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య చేసిన త్యాగాలను కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కంకల కిష్టయ్య ఎమ్మె లింగస్వామి కురుమ సంఘం మండల అధ్యక్షుడు ఎమ్మె లక్ష్మయ్య ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ భీమా నాయక్, శ్రీ మచ్చగిరి శ్రీ మత్స్యగిరి గుట్ట చైర్మన్ నరేష్ రెడ్డి మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజు కుంభం పిఏసిఎస్ డైరెక్టర్ కుంభం విద్యాసాగర్ రెడ్డి కుంభం వెంకట్ పాపిరెడ్డి మాజీ సర్పంచులు పబ్బు ఉపేందర్ బోస్, బోళ్ల లలితా శ్రీనివాస్, ఉలిపే మల్లేశం, గరిసె రవి, బీసీ సంఘం అధ్యక్షుడు సాయిని యాదగిరి, బత్తిని లింగయ్య, బత్తిని సహదేవ్ కొండూరు భాస్కర్ చిట్టెడు జనార్దన్ రెడ్డి, గూడూరు శివశాంత్ రెడ్డి, పలుసం సతీష్ గౌడ్, చెరుకు శివయ్య, గుర్రం లక్ష్మారెడ్డి, కాసుల వెంకన్న, పాలకుర్ల వెంకటేశం, ఈతాప రాములు, ఎమ్మె మల్లేశం, ఎమ్మె లచ్చయ్య, పాశం స్వామి, ఎమ్మె కుమార్, ఎమ్మె శేఖర్, బచ్చె చంద్రమౌళి, తుమ్మల శ్రీనివాస్, ఐటిపాముల రవీందర్, బత్తిని సత్యనారాయణ, బుగ్గ ఉదయ్, బాతరాజు బాల నరసింహ, మైసొళ్ల యాదగిరి, మైసొళ్ల ప్రవీణ్, మోటే పరంధాములు బత్తిని వరుణ్ అరుణ్ కొండూరు సాయి రాపోలు శ్రీనివాస్, ఉక్కుర్తి స్వామి మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు కురుమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

***నల్గొండ :*** దొడ్డి కొమరయ్య 98వ జయంతి సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం



యాదవ సంఘం కుల సంఘాలు వివిధ పార్టీల నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించడం జరిగింది. దీనికి ముఖ్య అతిథులుగా ఆర్డీవో అశోక్ రెడ్డి హాజరు కావడం జరిగింది. బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ, యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు ముచ్చర్ల ఏడుకొండల యాదవ్ మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం రైతాంగ పోరాటం చేసిన తొలి అమరుడు దొడ్డి కొమరయ్య నల్లగొండ జిల్లా వాసి ఇప్పుడు జనగామ జిల్లాలు జన్మస్థలం వారు తెలంగాణ తొలి అమరుడు తెలంగాణకు స్ఫూర్తి ప్రదాత కావడం గర్వకారణంగా ఉందని అనడం జరిగింది. ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం జరిగింది. టిడిపి పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు ఎల్.వి.యాదవ్, బిజెపి రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు యాదవ్, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లి సుభాష్ యాదవ్, మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య జయంతిని అధికారికంగా నిర్వహించడం అర్షనీయమే కానీ దాన్ని నాన్ మాత్రం చేయడం ఇది సబబు కాదు ఇప్పటికైనా ఇకనుంచి ఇలాంటి తప్పిదాలు చేయకూడదని ఇకనుంచి ప్రభుత్వాలు కార్యక్రమాన్ని బాధ్యతాయుతంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు వారు మార్గదర్శకులుగా ఈ తెలంగాణకు దిక్సూచిగా ఉన్నటువంటి వారి జయంతిని నామ మాత్రం చేయడం ఇది సరైన పద్ధతి కాదన్నారు. ఈ కార్యక్రమంలో బిసి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు వంగూరు నారాయణ యాదవ్, బీసీ మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మామిడి పద్మ యాదవ్, విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు బెల్లి నాగరాజు యాదవ్, బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శి వల్ల కీర్తి శ్రీనివాస్, జిల్లాయువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెబోయిన సతీష్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు పగిళ్ల కృష్ణ, శివ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

***రాజపేట :*** తెలంగాణ పీడిత, అణగారిన వర్గాల చైతన్య జ్వాల దొడ్డి కొమరయ్య



అని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ కురుమ అన్నారు. దొడ్డి కొమరయ్య జయంతిని పురస్కరించుకొని గురువారం రాజపేట మండల కేంద్రంలో గాంధీ చౌరస్తాలో దొడ్డి కొమరయ్య చిత్రపటానికి మండల కురుమ సంఘం ఆధ్వర్యంలో పూలమాలవేసి,నివాళులు అర్పించి, 98వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సందర్భంగా జూకంటి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం, దొడ్డి కొమరయ్య సాగించిన పోరాటం అజరామమైందన్నారు. పీడిత వర్గాల విముక్తి కోసం ఆ మహనీయుడు చేసిన త్యాగాన్ని వెలకట్టలేమన్నారు. దొడ్డి కొమరయ్య పోరాట స్ఫూర్తితో తెలంగాణ సమాజం ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కురుమ సంఘ అధ్యక్షుడు వస్పరి సుధాకర్ కురుమ,మండల కురుమ సంఘం నేతలు రేగు సిద్ధులు,గవ్వల సిద్దేశ్వర్, ఎమ్మ శ్రీను, రేగు శ్రీశైలం, కాకల్ల ఉపేందర్, కాకల్ల నవీన్, కోరే వెంకటేష్, వస్పరి సిద్ధులు, సీనియర్ జర్నలిస్టు మీస వెంకటేష్, సిపిఐ మండల నాయకులు చిగుళ్ల లింగం తదితరులు పాల్గొన్నారు.

***చౌటుప్పల్ :*** శ్రీ దొడ్డి కొమురయ్య 98వ జయంతి కురుమ సంక్షేమ సంఘం



చౌటుప్పల్ డివిజన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి జిల్లా కురుమసంఘం కోశాధికారి చిన్నం బాలరాజు కురుమ మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనలో ప్రజలు భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం మహిళల పై జరుగుతున్న అరాచకాలను వ్యతిరేకంగా ఆనాడు ప్రారంభమైన తెలంగాణ సాయుధ పోరాటంలో దోడ్డి కోమరయ్య ముందుండి పోరాడి నిజాం సైనిక రజాకార్ల తుపాకుల గుండ్లకు ఎదురోడ్డి నిలిచి అమరుడై సాయుధ పోరాటానికి స్ఫూర్తిగా నిలిచిన దోడ్డి కొమురయ్య ఆనాటి విప్లవ వీరున్ని నేటి యువత స్పూర్తిగా తీసుకోని నేటి సమాజంలో జరుగుతున్న బడుగు బలహీన వర్గాలను రాజకీయంగా ఆర్థికంగా అణిచివేత మహిళలపై దాడులు వివిధ సమస్యలపై ప్రజలను చైతన్యం చేసి రాజకీయంగా ఆర్థికంగా ఎదిగి రాజ్యాధికారం సాధించినరోజే ఆ విప్లవ వీరుని ఆశయాలు సాధించిన వాళ్ళం అవుతాం అన్నారు. ఈ కార్యక్రమంలో జిఎమ్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు నర్సింహ్మా కురుమ ఉన్ని పారిశ్రామిక సహాకార సంఘం అధ్యక్షులు కంకల కృష్ణకురుమ, మండల అధ్యక్షులు కోండే శ్రీశైలం కురుమ నాయకులు కడగంచి చలమంద రాజు కురుమ, వల్లూరు భోగయ్య కురుమ, బచ్చ మల్లేశం కురుమ, నారి బాలరాజు, అచ్చుని కృష్ణ, కంకల శేఖర్, కోండే నర్సింహ్మా, బాలం బాలకృష్ణ, డోకె వెంకటేష్, నర్సింహ్మా, తదితరులు పాల్గోన్నారు.

# కార్గో సేవలు వెంటనే పునరుద్ధరించాలి



మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూర్ బస్టాండ్‌లోని ఆర్టీసీ కార్గో సేవలు మూతపడడం వల్ల దూర ప్రాంతం నుండి పార్సీలు పంపించే వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే టెండర్ వేసి కార్గో సేవలు పునరుద్ధరించి ప్రజలకు అందుబాటులోకి తేవాలని కాంగ్రెస్ పట్టణ నాయకులు బయ్యని రాజు ఆర్టీసీ అధికారులను కోరారు. కార్గో సేవలు నిలిచిపోవడంతో హైదరాబాద్, నల్గొండ, సూర్యాపేట తదితర దూర ప్రాంతాల నుండి మోత్కూర్ కు ప్రతినిత్యం పంపించే పార్సిల్స్ ఆగిపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, వెంటనే కార్గిల్ సేవలు పునరుద్ధరించే విధంగా ఆర్టీసీ అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.

# ఇంటి స్థల హక్కు పత్రాల పంపిణీ



హాలియా, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కార్యక్రమంలో భాగంగా గురువారం అనుముల గ్రామం కె.వి కాలనీలో మాజీ సీఎల్పీ నేత జానారెడ్డి సహకారంతో గతంలో పేదలకు ఇంటి స్థలాల పంపిణీ చేసి గృహ నిర్మాణ శాఖ ద్వారా ఇంటి నిర్మాణం చేసుకున్న ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పేదవాడి అప్పుని ప్రభుత్వమే చెల్లించి నేడు స్థల యాజమాన్య పట్టాలను కుందూరు జానారెడ్డి, నాగార్జునసాగర్ నియోజకవర్గ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డిల చేతుల మీదుగా లబ్ధిదారులకు స్థల పట్టాల పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ తాసిల్దార్ రఘు, మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్, కర్నాటి లింగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకటరెడ్డి, చింతల చంద్ర రెడ్డి, కాకునూరి నారాయణ గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వెంపటి శ్రీనివాస్, నకిరేకంటి సైదులు మాదిగ, తక్కెళ్ళపల్లి ఎల్లమ్మ సైదులు, గౌని రాజా రమేష్ యాదవ్, మజర్ మొహిరుద్దీన్, చెరుపల్లి ముత్యాలు నేర్మటి వెంకటరెడ్డి, పాండు నాయక్, తక్కెళ్ళపల్లి రవి, ఎడవల్లి రంజిత్, తక్కెళ్ళపల్లి పెద్ద రామన్నసయ్య, పోలే మధుసూదన్, అధికారులు గ్రామ పెద్దలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి స్థానిక

# భవన నిర్మాణ కార్మికులకు అవకాశం కల్పించాలి

### సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు

భువనగిరి, మేజర్‌న్యూస్ : ప్రభుత్వం త్వరలో నిర్మించబోయే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి స్థానికంగా ఉన్న భవన నిర్మాణ కార్మికులకే అవకాశం కల్పించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సిపిఐ జిల్లా కార్యాలయంలో జరిగిన భవన నిర్మాణ కార్మిక సంఘం భువనగిరి మండల 2వ మహాసభ దాసరి లక్ష్మయ్య అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్న భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలం అయ్యాయని అయన ఆరోపించారు. పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్స్ విడుదల చేయడం లేదని, ఆన్లైన్లో నమోదు కోసం కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా సమస్యలు పరిష్కరించడంలో లేబర్ డిపార్ట్మెంట్ వైఫల్యం చెందిందని ఆరోపించారు. ఆన్లైన్ అప్డేట్ పేరుతో కార్మికులకు తీరని అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. కార్మికులు రోజుల తరబడి లేబర్ కార్యాలయం చుట్టూ తిరగాల్సి వస్తుందని అన్నారు. కార్మిక సంక్షేమ బోర్డులో జమ కావాల్సిన సెస్సు సక్రమంగా వసూలు చేయకపోవడం వల్ల కార్మిక సంక్షేమ నిధులు పెరగడం లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన కార్మిక చట్టాలు వలన కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు గోరేటి రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా కార్యదర్శి ఏశాల అశోక్, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గనబోయిన వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు పాల్గొన్నారు. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నిక గౌరవ సలదారులుగా ఎండీ ఇమ్రాన్, గానబోయిన వెంకటేష్, సామల శోభన్ బాబు, గౌరవ అధ్యక్షులుగా:- దాసరి లక్ష్మయ్య, అధ్యక్షులుగా :- తోటకూరి రమేష్, ప్రధాన కార్యదర్శి :- కస్తూరి నర్సింహా, కోశాధికారి :- తుమ్మల సత్యనారాయణ, కమిటీ సభ్యులుగా :-కాషపాక హరిబాబు, బూర్గుల ఉప్పాలయ్యలను ఎన్నుకోవడం జరిగింది.



# సన్న బియ్యం పంపిణీ



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండలంలోని వెలిమినేడు, నేరడ, ఆరెగూడెం, పేరేపెల్లి,బొంగోని చెరువు గ్రామాలలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమాలలో చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నర్రా వినోద మోహన్ రెడ్డి, వెలిమినేడు పిఎసిఎస్ చైర్మన్ ఏనుగు రఘుమా రెడ్డి, గుండ్రంపల్లి పిఎసిఎస్ చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్ రెడ్డి, చిట్యాల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీ నరసింహ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నరసింహ గౌడ్, సామిడి మోహన్ రెడ్డి, అంతటి వెంకటేష్ గౌడ్ పాల్గొన్నారు.



**భువనగిరి :** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేద ప్రజలకి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు 35, 18, వార్డు ఆర్.బి.నగర్ రేషన్ షాప్ దగ్గర సన్న బియ్యం పంపిణీ చేసిన పీసీసీ డెలిగేట్ సభ్యులు తంగళ్ళపల్లి రవికుమార్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతు భారతదేశంలో ఈ పథకం ప్రవేశ పెట్టిన మొదటి రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. ప్రస్తుతం దొడ్డు బియ్యం సరఫరా చేయబడుతున్నాయని కానీ దానిని తినకుండా కిలో రూ.10కి రైస్ మిల్లర్లకు అమ్ముతున్నారు. రైస్ మిల్లర్లు బియ్యాన్ని రీసైక్లింగ్ చేసి కిలో రూ.50కి అమ్మి కోట్లు సంపాదిస్తున్నారు అన్నారు. అందుకే ప్రభుత్వం సన్న బియ్యం అందించాలని నిర్ణయించిందని అన్నారు. ఈ ప్రభుత్వం మహిళలకే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చిందని ఉచిత బస్సు, గ్రుహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్ల పథకాలతో మహిళలకు ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. త్వరలో ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డు అందజేస్తామని అన్నారు, అదేవిదంగా యువతకు రాజీవ్ యువ వికాసం ద్వారా జీవనోపాధి కల్పిస్తామని అన్నారు, అన్ని వర్గాలకు మేలు చేసే కార్యక్రమం ఈ ప్రభుత్వం చేస్తుందని అన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని అన్నారు. అయిన కాంగ్రెస్ ప్రభుత్వం సియం రేవంత్ రెడ్డి అన్ని పథకాలను అందజేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్, హేమలత జగన్, జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి ఎడమ ప్రవీణ్, పీసీసీ మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ రఫీఉద్దీన్ గౌరీ (తహర్), కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ నజీర్, మహమ్మద్ హమీద్, చాంద్ భాయి, కూర శివకుమార్, పూకల యాదగిరి, యూత్ కాంగ్రెస్ నాయకులు రంజిత్, మాజీ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ముల్తానిషా, మహిళా నాయకురాలు వరాలమ్మ, మహిళలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.




**వలిగొండ :** రాష్ట్రంలో పేదలకు రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న విప్లవాత్మక నిర్ణయమని భువనగిరి శాసనస భ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు గురువారం మండల కేంద్రంలోని గట్టు నరసయ్య రేషన్ దుకాణంలో సన్న రకం బియ్యాన్ని ఎమ్మెల్యే లబ్ధిదారులకు పంపిణీ చేసి మాట్లాడారు ప్రజా పంపిణీ వ్యవస్థలో నాణ్యత లేని దొడ్డు బియ్యం ఇవ్వడంతో ప్రజలు వాటిని పెద్దగా ఉపయోగించుకోలేదని బియ్యం తీసుకున్న వెంటనే పక్క దుకాణాల్లో అమ్ముకున్న పరిస్థితి ఉండడంతో ఉచిత బియ్యం ఇతర రాష్ట్రాలకు అక్రమంగా ఎగుమతి చేశారన్నారు ఈ సమస్యకు పరిష్కారం చూపిం చాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల పేద ప్రజలు మూడు పూటల కడుపు నిండా భోజనం చేసేందుకు ప్రభుత్వం నాణ్యమైన సన్న బియ్యం అందిస్తోందని చెప్పారు రేషన్ ద్వారా తీసుకున్న బియ్యాన్ని ప్రజలు ఉపయోగిం చుకుంటే పూర్తిగా అరికట్ట వచ్చాన్నారు రాష్ట్రంలో మరో 10 లక్షల మందికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వబోతున్నట్లు వివరించారు అనంతరం వలిగొండ మండలానికి చెందిన లబ్ధిదారులకు 26 లక్షల రూపాయల విలువ చేసే 75 సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు ప్రభుత్వం మహిళలకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చిందని ఉచిత బస్సు గృహ జ్యోతి ఇందిరమ్మ ఇండ్ల పథకాలతో మహిళలకు ప్రాధాన్యత ఇచ్చిందన్నారు త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు అందజేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి వనజాత చౌటుప్పల్ ఆర్డీవో భాస్కర్ రెడ్డి డివిజన్ మేనేజర్ హరికృష్ణ డిటిసి బాలమణి డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షులు ఎలగల రాజయ్య స్థానిక తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి ఎంపీడీవో జితేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి ఎంపీపీ నూతి రమేష్ రాజు మార్కెట్ కమిటీ చైర్మన్ భుక్య భీమానాయక్ కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి కంకల కృష్ణయ్య మాజీ సర్పంచ్ పబ్బు ఉపేందర్ బోస్ నాయకులు బత్తిని లింగయ్య సహదేవ్ ఐటిపాముల రవీంద్ర గుర్రం లక్ష్మారెడ్డి కొండూరు భాస్కర్ గూడూరు శ్రీధర్ రెడ్డి కాసుల వెంకన్న కొండూరు సాయి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మైసొల్ల ప్రవీణ్ కుమార్ వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ఎంపీటీసీలు కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్. ఎన్ఎస్ యుఐ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**వలిగొండ :** ప్రజాపాలన ప్రభుత్వంలో ప్రజలందరూ కూడా ఆరోగ్యంగా ఉండాలనే



లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టిందని ఈ సన్నబియ్యాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పౌరసరఫరాల అధికారి వనజాత అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పౌరసరఫరాల శాఖ ఆధ్వ ర్యంలో గురువారం మండల పరిధిలోని టేకుల సోమవారం గ్రామంలో రేషన్ దుకాణంలో సన్నబియ్యం కార్యక్రమాన్ని డివిజన్ మేనేజర్ హరికృష్ణ డిటిసి బాలమణి డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షులు ఏలగల రాజయ్యతో కలిసి జిల్లా పౌర సరఫరాల అధికారి ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎస్ఓ వనజాత మాట్లాడుతూ ప్రభుత్వం అర్హులైన ప్రజలందరికీ సన్న బియ్యం పంపిణీ చేయాలన్న ఉద్దేశంతో ప్రజా పంపిణీ ద్వారా ఇకపై ప్రతి నెల దొడ్డు బియ్యం కు బదులుగా సన్నబియ్యం అందజేయడం జరుగుతుందని అన్నారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నిర్ణయాన్ని తీసుకున్నారని తెలిపారు. సన్న బియ్యంతో పాటు ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని కోరారు. రేషన్ కార్డు లబ్ధిదారులు సన్న బియ్యం పంపిణీ పై హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక డీలర్ పార్థివేగం జహంగీర్ డీలర్ ఎర్ర కృష్ణారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ మల్లారెడ్డి, చేగూరి వంశీకృష్ణ, నారగోని రాజు కాసుల మురళి శ్రీను లబ్ధిదారులు పాల్గొన్నారు.

**భూదాన్‌పోచంపల్లి :** పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని భువనగిరి



ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారము భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలోని వినోబా మందిరం వద్ద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి ప్రవేశపెట్టిన రేషన్ దుకాణాల ద్వారా ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానంలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏప్రిల్ ఒకటో తారీఖున హుజూర్‌నగర్లో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని, దేశంలోనే మొదటిసారిగా తెలంగాణలోనే సన్నబియ్యం పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని ఇది చారిత్రాత్మక నిర్ణయమని, నేడు భూదాన్‌పోచంపల్లి పట్టణ కేంద్రంలో సన్న బియ్యం పంపిణి చేయడం ఆనందంగా ఉందని ఆయన అన్నారు. పోచంపల్లి మున్సిపల్ పరిధిలో మొత్తం 13



వేల కుటుంబాలకు లబ్ధి చేకూర్తుంది అని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేయడమే లక్ష్యమని తెలిపారు. మహిళల కోసం ఫ్రీ బస్సు, ఉచిత కరెంటు, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు మొదలైన పథకాలన్నీ మహిళల కోసమే ఈ ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. ఈ నెలలో రేషన్ కార్డులు, రాజీవ్ యువ వికాసం, తదితర పథకాల ద్వారా ప్రజలందరికీ లబ్ధి చేకూరుతుందని, మన రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉన్న గాని సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం అహర్నిశలు కృషి చేస్తు ప్రజలందరికీ ఉపయోగపడే పథకాలను తీసుకొచ్చి రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని అన్నారు. అనంతరము 42 మంది బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి, ఇంచార్జ్ తహసిల్దార్ నాగేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి, ఎమ్మార్వై వెంకట్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు తడక వెంకటేశం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్, పట్టణ అధ్యక్షుడు భారత లవ కుమార్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ కొట్టం కరుణాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మద్ది అంజిరెడ్డి, లాలయ్య, కుక్క దానయ్య, నాయకులు గునిగంటి రమేష్ గౌడ్, పకీరు నర్సిరెడ్డి, ఏర్పుల శ్రీనివాస్,గునిగంటి వెంకటేష్ గౌడ్, కుక్క కుమార్, ముప్పిడి శ్రీనివాస్, చేరాల సుధీర్ కుమార్, గ్యార సందీప్, చందు, కుమార్, జయసూర్య, చేరాల మహేందర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**అడ్డగూడూర్ :** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ మండల పరిధిలోని చిన్న



పడిశాల, జానకిపురం గ్రామాలలోని రేషన్ షాపులలో సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించి పలువురు మాట్లాడుతూ ప్రతి నిరుపేద కుటుంబానికి సన్న బియ్యం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని గురువారం మండలంలోని జానకిపురం, చిన్న పడిశాల రేషన్ దుకాణాలలో సింగిల్ విండో చైర్మెన్ కొప్పుల నిరంజన్‌రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణతో కలిసి లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం కూలిపోయే ప్రాజెక్టుల మీద డబ్బులను ఖర్చు చేశారు. ఏనాడు ప్రజల గురించి సన్న బియ్యం ఇయ్యాలనే ఆలోచన చేయలేదని విమర్శించారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి నిరుపేద కుటుంబానికి సన్న బియ్యంతో పేద ప్రజల కడుపు నింపాలనే ఆలోచనతో సిఎం రేవంత్‌రెడ్డి మూడు పూటలా మంచి ఆహారం అందించాలని కార్యక్రమాన్ని అమలు చేశారని ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ఉపేందర్, రేషన్ డీలర్ మంజుల, రామలింగమ్మ, కాంగ్రెస్ నాయకులు తీగల గోవర్ధన్‌రెడ్డి, కోట విద్యాసాగర్‌రెడ్డి, అంబటి సమ్మయ్య, ననుబోతు సమ్మయ్య, రెండు గ్రామాలకు సంబంధించిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**మోత్కూర్ :** మండలంలోని పాలడుగు గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పేదలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఇంచార్జ్ తహశీల్దార్ ఉపేందర్, సింగిల్ విండో చైర్మన్ పి వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ శ్రీనివాస్, మార్కెట్ డైరెక్టర్ కొంపెల్లి లలిత, మాజీ సర్పంచ్‌లు అంతటి నర్సయ్య, మర్రిపెల్లి యాదయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు అంతటి వెంకటయ్య, మాజీ ఉపసర్పంచ్ ఎడ్ల భగవంతు, కొంపెల్లి గోరయ్య, ముప్పిడి నర్సింహా, సింగిరెడ్డి వెంకటరెడ్డి, ఎండి వహీద్, జెల్ల నాందేవ్, మారోజు సాయిబాబా, బండ యాదగిరి, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మోటకొండూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులుగా బుగ్గ కొమురయ్య



భువనగిరి, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గంగాపురం మల్లేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మోటకొండూర్ పట్టణ అధ్యక్షుల ఎన్నికను నిర్వహించినారు. ఈ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మేరకు, పట్టణ సీనియర్ నాయకులు మరియు కార్యకర్తల అభిప్రాయాల మేరకు కాంగ్రెస్ పార్టీ పట్టణ నూతన అధ్యక్షులుగా బుగ్గ కొమురయ్య ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం మండల అధ్యక్షులు మాట్లాడుతూ ఈ ఎన్నిక అందరి అభిప్రాయం మేరకు నిర్వహించినట్లు తెలిపారు. రాబోయే రోజులలో కాంగ్రెస్ పార్టీ విధి విధానాలను ఇంటింటికి తీసుకెళ్లాలని నూతన అధ్యక్షునికి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కోంతం మోహన్ రెడ్డి,ఆలేరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదార్ గౌడ్, డైరెక్టర్ తండపాండురంగయ్య గౌడ్, మోటకోండూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రఘునాథ రాజు, జిల్లా కాంగ్రెస్ నాయకులు భూమండ్ల శ్రీనివాస్,మాజీ ఉప సర్పంచ్ రేగు శ్రీనివాస్, వార్డు సభ్యులు కాంబోజు నాగారాజు, మాజి ఎంపిటిసి బాల్ద రామక్రిష్ణ, మహిళా కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బోట్ల కవిత, మహిళా కాంగ్రెస్ నాయకురాలు మానస, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోల్లూరి యాదగిరి, ఎత్తరి బాల్ రాజ్, మైనారిటీ నాయకులు ఎం.డి.లతిప్, గడ్డం వెంకటేష్, భూమండ్ల ఇస్తారి, రేగు అశోక్, వంగాల స్వామి, మోటే అంజయ్య, లోడే మల్లేష్ కట్కూరి రఘు జీవులకపల్లి రాములు, దయ్యాల పాండు, బాల్ద శ్రీశైలం, మరి కుక్కల మహేష్, గంధమల్ల స్వామి,జంపాల నరేందర్, బాల్ద రాజు, బాల్ద విట్టల్,గౌతం రాజు,వంగాల చంద్రమౌళి,రేగు నర్సింహులు, రేగు బాల్ రాజ్, బుగ్గ జనార్ధన్ బుగ్గ సత్యనారాయణ, భూమండ్ల, శ్రీనివాస్ గడ్డం శ్రీనివాస్, భూమండ్ల వెంకటేష్, దయ్యాల అంజయ్య, వంగాల మల్లేష్, భూమండ్ల బుచ్చేందర్, రవిందర్,వంగపల్లి జహంగిర్, వంగపల్లి మల్లేష్, బిరకాయల పరుశురాములు, బుగ సిద్దులు, బాల్ద నాగమల్లేష్ ,యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంగు శేఖర్,రేడ్డి ఆలేరు అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి బుగ్గ మహేష్, సినియర్ నాయకులు పంతంగి ఉదయ్ గౌడ్, భువనగిరి నర్సింగ్ రావు, వట్టిపల్లి మదు,జంగవెల్లి రాజశేఖర్, అద్దమడుగు నాగారాజు,బాల్ద మదు,గవ్వల సిద్దులు, బాల్ద సిద్దులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,ఆటో యూనియన్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. పట్టణ నూతన అధ్యక్షులు బుగ్గ కొమరయ్య మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన మండల అధ్యక్షులకు, సీనియర్ కాంగ్రెస్ నాయకులకు, యువజన కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు, ధన్యవాదాలు తెలిపి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తనపై ఉంచిన నమ్మకాన్ని మమ్ము చేయాలని, కాంగ్రెస్ పార్టీ విధివిధానాలను, సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి తీసుకు వెళ్లి వివరిస్తానని, అందరికీ అందుబాటులో ఉండి సేవ చేస్తానని తెలిపారు.

# ప్లాస్టిక్ నివారించి పర్యావరాణని కాపాడండి

## – వరలక్ష్మి



భువనగిరి, మేజర్‌న్యూస్ : రాష్ట్ర కో – ఆర్డినేటర్ శ్రీమతి వరలక్ష్మీ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి కేంద్రంలో న్యూ రాం నగర్ కాలనీలోని సుమారు 30 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ మహిళలకి, 3 నెలలు కేంద్ర ప్రభుత్వము సహకారంతో ఉచిత జ్యూట్ బ్యాగ్ శిక్షణ ఇచ్చినారు. ఈ శిక్షణలో పాల్గొన మహిళలకు ధృవీకరణ పత్రాలు పంపిణీ చేశారు. మొదటగా పిడమర్తి రవి ఎస్సీ కార్పోరేషన్ మాజీ చైర్మన్ దండోరా ఉద్యమ సైనికులు చిలకమారి గణేష్ మాదిగ, మాజీ కౌన్సిలర్ బొర్రా రాకేశ్, రత్నాపురం బలరాం, డా.మల్లేష్ చేతుల మీదుగా/ ద్వారా శిక్షణ పొందిన మహిళలకు పత్రాలు ఇచ్చారు. వారు మాట్లాడుతూ భువనగిరి జిల్లాలో ప్లాస్టిక్ నిర్వరించి పర్యావరణని కాపాడాలని కోరుతూ ఇలాంటి శిక్షణల కోసం మా వంతు సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. శిక్షణ పొందిన మహిళలకు ప్రభుత్వం నుంచి వచ్చే సబ్సిడీ పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిలకమారి లక్ష్మి, సల్ల రేణుక, గొంగటి పరమేశ్వరి, భూషపక వెన్నెల, బర్రె ప్రమీల, శిరీష, అసుల వనజ, నల్గొండ విజయ, ఇటుకల పుష్ప, రావుల సింధుజ, గుడిగాని మౌనిక, తాడేం రజిత, పి.వనిత, బొర్రా రేణుక, ఆర్.విజయలక్ష్మీ, జీ.బాలమణి, ఎ.జ్యోతి, మానస, ప్రియాంక, భవాని తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు స్థలాలను ఆక్రమించిన వారి పై చర్యలు తీసుకొని ప్రజలకు న్యాయం చేయాలి

## బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పగిళ్ల సతీష్

మునుగోడు, మేజర్‌న్యూస్ : రోడ్డు స్థలాలను ఆక్రమించిన వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోనీ గ్రామ ప్రజలకు న్యాయం చేయాలనీ బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పగిళ్ల సతీష్ గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగ సుధకు గురువారం వినతి పత్రం అందజేశారు.మండలంలోని చల్మెడ గ్రామంలో రోడ్డు స్థలాలు ఆక్రమించి ఇంటి ముందట గోడలు(అరుగులు) వేయడం వలన రాకపోకలకు గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారన్నారు.ఇంటి ముందు అక్రమంగా గోడలు నిర్మించడంతో లారీ మరియు స్కూల్ బస్సు పిల్లలకు, బైకులకు ఇబ్బందిగా మారాయని ఆరోపించారు. గ్రామంలో రోడ్డు స్థలాన్ని ఆక్రమించి ఇంటి ముందు (అరుగులు) వేసిన వారిపై చట్టరీత్య చర్య తీసుకొని అరుగులు తీసివేసి గ్రామ ప్రజలకు న్యాయం చేయాలని మండల అధికారులను కోరారు.వినతి పత్రం అందజేసిన వారిలో గ్రామ యువజన సంఘం నాయకులు కట్ట దశరథ, గంగదేవి గాలయ్య, గాదపాక సుధాకర్, వీరమల్ల యాదయ్య, గంగన్న, శ్రీశైలం, వనం శేఖర్, పరిష, రాములు ఆదపు తది తరులు లు ఉన్నారు.

# సిఎం సహాయ నిధి చెక్కులు అందజేత



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని ఉకోండి గ్రామానికి చెందిన పలువురు ఇటీవల అనారోగ్యానికి గురి అయి ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొంది సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు.మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సహకారంతో కొండ నాగరాజుకు రూ.30,500/- రూపాయలు బొమ్మగోని వసంత భర్త రామచంద్రంకు రూ.20,000/- రూపాయలు మంజూరైనా %జవీ% రీలీఫ్ ఫండ్ చెక్కులను గురువారం మండల కేంద్రంలోని ఎంఎల్ఏ క్యాంప్ కార్యాలయంలో మునుగోడు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భీమనపల్లి సైదులు లబ్దిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు యాదయ్య, మాదగోని రుషికేశ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుడు లక్ష్మణ్ కుటుంబాన్ని పరామర్శించిన నాగం సుధాకర్ రెడ్డి



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని లింగం పల్లి గ్రామానికి చెందిన తుంగతుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కారింగుల యాక సాయిలు తనయుడు కారింగుల లక్ష్మణ్ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను మండల కాంగ్రెస్ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి గురువారం పరామర్శించారు. అనంతరం కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు.ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ మండల అధ్యక్షులు ఉప్పుల పాపయ్య యాదవ్, మండల ఉపాధ్యక్షులు తొణుకునూరి సైదులు గౌడ్, ప్రధాన కార్యదర్శి వీరబోయిన లింగయ్య యాదవ్, బంటు బద్రి, గ్రామ కాంగ్రెస్ నాయకులు మురళి,మడ్డి శ్రావణ్ గౌడ్ పాల్గొన్నారు.

# మిర్యాల గ్రామంలో డిఎస్పి సందర్శన

## చట్టాన్ని ఎవరు చేతుల్లోకి తీసుకువద్దు

## సూర్యాపేట డిఎస్పి పార్థసారథి




నూతనకల్, మేజర్‌న్యూస్ : సూర్యాపేట డిఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన పార్థ సారథి గురువారం మండల పరిధిలోని మిర్యాల గ్రామాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు ఎవరు కూడా చట్టాన్ని చేతుల్లోకి తీసుకో వద్దని, అసాంఘిక కార్య కళాపాలకు పాల్పడవద్దని అన్నారు.ప్రజలంతా చట్టాన్ని గౌరవించాలని,శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా వ్యవహరించాలని అన్నారు. మిర్యాల గ్రామంలో ఈనెల 6న జరిగే శ్రీరామనవమి వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు.గ్రామంలోని ప్రజలకు సమస్యలు ఉన్నట్లయితే నేరుగా వచ్చి మమ్మల్ని సంప్రదించవచ్చు అని సూచించారు. ఈ కార్యక్రమంలో నాగారం సిఐ( తుంగతుర్తి ఇంచార్జ్) రఘువీర్ రెడ్డి, స్థానిక ఎస్సై మహేంద్రనాథ్,మద్దిరాల మండల ఎస్సై వీరన్న,సర్కిల్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పాఠశాల వార్షికోత్సవ వేడుకలు





నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని యడవల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం రాత్రి పాఠశాల ప్రథమ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగులు,మాజీ ప్రజాప్రతినిధులు, తల్లితండ్రులు,గ్రామస్తులు పాల్గొన్నారు. విద్యార్థిని విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించి అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామ్మోహన్,ముఖ్య అతిథులుగా రాష్ట్ర వాతావరణ కేంద్రం శంషాబాద్ అధికారి గాజుల మల్లయ్య,గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు దామెర శ్రీనివాస్, డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పబ్బతి వెంకటేశ్వర్లు,రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు తూముల సురేందర్ రావు,మాజీ సర్పంచ్ కొచ్చెర్ల బాబు,పాఠశాల ఉపాధ్యాయులు సైదులు, యాకస్వామీ,దేవేందర్,కలమ్మ, అబ్రహం,ఉమ విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# డిఎస్పీని సన్మానించిన పిఎసిఎస్ చైర్‌పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి





నూతనకల్, మేజర్‌న్యూస్ : నూతనంగా సూర్యాపేట జిల్లా డిఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ కి విచ్చేసిన డిఎస్పి పార్థసారధి ని గురువారం పిఎసిఎస్ చైర్ పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి,జిల్లా నాయకులు దరిపల్లి వీరన్న, మండల నాయకులు అనంతుల శ్రీను,గుణగంటి వెంకన్న,కనకటి పల్ల వెంకన్న,మండల ప్రధాన కార్యదర్శి ఇరుగు కిరణ్ కుమార్, బంటు బద్రి,మిర్యాల ఆలయ కమిటీ చైర్మన్ గోరుగంటి రామచంద్రరావు,నాయకులు వేల్పుల వెంకట మల్లు యాదవ్, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బిజెపి యువ మోర్చా ఆధ్వర్యంలో

# సీఎం దిష్టిబొమ్మ దగ్ధం



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని నేతాజీ చౌరస్తా వద్ద గురువారము భారతీయ జనతా యువ మోర్చా ఆధ్వర్యంలో బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు బడుగు శ్రీకాంత్ అధ్యక్షతన జిల్లా కమిటి పిలుపు మేరకి తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డీ అసమర్థ పాలనకు వ్యతిరేకంగా సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు చెయ్యకపోవడం ప్రభుత్వంపై భారం ఎక్కువ అవ్వడం వల్ల హైదరాబాద్‌లో హెచ్ సి యు భూములు అమ్మడం దారుణమైన చర్య గా భావిస్తున్నామన్నారు. కేంద్రం ఇస్తున్న సన్న బియ్యం పథకం రాష్ట్రంలో ప్రతి రేషన్ డీలర్ షాప్ దగ్గర మోడీ ఫొటో పెట్టాలి అని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో చిక్క కృష్ణ, మేకల చొక్కా రెడ్డి , గంజి బస్వలింగం,పల్లెకడి బస్వయ్య, లింగస్వామి, ఎర్రవొలు స్వామి, కేసారం కృష్ణారెడ్డి, దోర్నాల సత్యం,నరేందర్, ముటపురం రవి, బాలరాజు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలోని తక్షశిల హైస్కూల్ 1995-2004 (1 నుండి 9వ తరగతి వరకు) బ్యాచ్ పూర్వ విద్యార్థులు గురువారము పోచంపల్లి పురపాలక కేంద్రంలోని కర్నాటి కళ్యాణ వేదిక లో ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల రోజులను వారు గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా తమకు విద్యా బుద్ధులు



నేర్పిన ఉపాధ్యాయులు బాలరాజ్, సంగమేశ్వర్, దానయ్యలను శాలువా మొమెం టాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రవీందర్ రెడ్డి, వెంకటేష్, మహేందర్ రెడ్డి ,కరుణాకర్ రెడ్డి, భాగ్యలక్ష్మి, ఆశ్రిత, స్వర్ణ, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## రామడుగు గ్రామంలో

# రైతు వ్యవసాయ క్షేత్ర ప్రదర్శన



హాలియా, మేజర్‌న్యూస్ : మహేంద్ర అగ్రిసొల్యూషన్స్ లిమిటెడ్ వారు పద్మ సీడ్స్ విత్తన యాజమాన్యం హాలియా ఆధ్వర్యంలో రామడుగు గ్రామంలో రైతు వ్యవసా య క్షేత్ర ప్రదర్శన నిర్వహించినారు. అట్టి ప్రదర్శనలో కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ చైతన్య రైతులకు కొత్త వంగడాల గురించి వివరించడం జరిగినది. మహేంద్ర 404 దొడ్డు రకం వరిని సాగు చేసి అధిక దిగుబడి వచ్చినటువంటి రైతు మందడి సుధాకర్ రెడ్డి ని సన్మానించడం జరిగినది. విత్తన డీలర్లు అయినటువంటి పద్మ సీడ్స్ వెంకట్ రెడ్డి, హాలియా మంచి కంటే శ్రీనివాస్, మంచి కంటే చిన్న శీను సన్మానించడం జరిగినది, లక్కీ డ్రా ద్వారా రైతులకు బహుమతులు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సిపిఐ ఎం ప్రజాసంఘాలలో సభ్యులుగా చేరండి



చిట్యాల, మేజర్‌న్యూస్ : సమస్యల పరిష్కారం కోసం ప్రజలు ప్రజా సంఘాల లో విరివిగా చేరాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ కోరారు. చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో గురువారం రైతు, మహిళా, యువజన, వ్యవసాయ కార్మిక సంఘం, వృత్తి సంఘాల సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరశిస్తూ జరిపే ఆందోళన, పోరాటాల కు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు నర్సింహా, మండల కమిటీసభ్యులు బొబ్బిలి సుధాకర్ రెడ్డి,బెలిజ మల్లయ్య, మర్రి లక్ష్మి, యాదయ్య, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## నాగార్జునసాగర్ నియోజకవర్గ పాస్టర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో

# నిరసన శాంతి ర్యాలీ



హాలియా, మేజర్‌న్యూస్ : నాగార్జునసాగర్ నియోజకవర్గ హాలియా మున్సిపాలిటీలో సిఎస్ఐ చర్చి నుండి మెయిన్ సెంటర్ వరకు ప్రవీణ్ పగడాల మరణాన్ని పురస్కరించుకొని పాస్టర్ లందరూ సంతాపము శాంతి ర్యాలీ నిర్వహించడం జరిగినది. ఇట్టి సంతాప శాంతి యుత ర్యాలీ నాగార్జునసాగర్ నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు నంద్యాల ఎలీషా రావు ఆధ్వర్యంలో ప్రవీణ్ పగడాల కుటుంబ ఆదరణ కొరకు. దేవుని సహాయం కొరకు .ప్రభుత్వం పోలీస్ శాఖ ద్వారా న్యాయం జరిగించుట కొరకు,పాస్టర్ లందరూ ప్రార్థనలు చేస్తూ, పాటలు పాడుతూ, ర్యాలీ తీయడం జరిగినది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనరల్ సెక్రెటరీ అలుగుల లక్ష్మారెడ్డి. ట్రెజరర్ సంఖ్య ఏసు చరణ్. పాస్టర్ సూర్యనారాయణ. కందుల సామేలు. సి ఎస్ ఐ పాస్టర్ జైపాల్ ,పెద్దవూర మండల మాజీ అధ్యక్షులు రవికుమార్ నిడమనూరు మండల అధ్యక్షులు అభిషేక్. తిరుమలగిరి మండల అధ్యక్షులు డేవిడ్ నాయక్. బాలు నాయక్. చందు నాయక్. పెద్దవూర మండల అధ్యక్షులు యాకిన్. హొసన్న మందిర్ పాస్టర్ ఏసన్న. రాజు పాల్ .మిల్కీ రాజు. జంగాలసైదులు బ్రదర్. సంఘ పెద్దలు కిషోర్. గార్లపాటి ప్రసాద్ .సేవకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : గురువారం నేషనల్ హైవే 163 పై యాదగిరిగుట్ట ట్రాఫిక్ పిఎస్ పరిధిలో ఉన్న 5 బ్లాక్ స్పాట్లను గుర్తించి, అందుకు తగిన విధంగా ప్రమాదాలు నివారించుటకే తీసుకోవలసిన జాగ్రత్తలను అదేవిధంగా నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా సిబ్బందిని పిలిపించి ప్రమాదాల నివారణకు తగు సూచనలు రాచకొండ ట్రాఫిక్ పోలీస్, రాచకొండ రోడ్డు సేఫ్టీ తరపున నివేదించడం జరిగింది. మోటకొండూరు క్రాస్ రోడ్, వంగపల్లి, పెద్ద కందుకూరు రైల్వే గేటు, బహదూర్ పేట ఫ్లైఓవర్, చౌదరి దాబా, మంతపూర్ ఫ్లైఓవర్ బ్లాక్ స్పాట్లను గుర్తిం చి ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను సిబ్బందికి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట టౌన్ సిఐ మేకల రమేష్, యాదగిరిగుట్ట రూరల్ సీఐ కొండలరావు, ట్రాఫిక్ సీఐ ఎలగొండ కృష్ణ, ఆర్టీవో ఆఫీసర్ సాయి కృష్ణ, ఆలేరు ఎస్సై రజనీకర్, రోడ్ సేఫ్టీ అథారిటీ రాచకొం డ సిబ్బంది సమ్మయ్య, రాచకొండ ట్రాఫిక్ వింగ్ నుండి సంతోష్ ఆర్ఎస్ఐ పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు వన మైసమ్మ అనుగ్రహం పొందాలి

**- నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**





చింతపల్లి, మేజర్‌న్యూస్ : ప్రతి ఒక్కరు వన మైసమ్మ అనుగ్రహం పొందాలని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. గురువారం చింతపల్లి మండలం పొలేపల్లి రాంనగర్ వన మైసమ్మ ఆలయ ధ్వజ స్థంబ ప్రతిష్ట సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆయన తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో కేసిఆర్ ప్రభుత్వంలో ఆలయాలకు మహర్దశ వచ్చిందని ఆయన అన్నారు. సనాతన హిందూ ధర్మరక్ష పరిరక్షణ కోసం కేసీఆర్ విశేష కృషి చేసారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ఆలయాల అభివృద్ధి కోసం, పునర్నిర్మాణం కోసం బిఆర్ఎస్ సర్కారు కృషి చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి, కేతావత్ బీల్యానాయక్, ఆలయ కమిటి ఛైర్మన్ సిద్దగోని కృష్ణ గౌడ్, మునుకుంట్ల. శేఖర్ గౌడ్, ఐతగొని శేఖర్, నాయకులు ఉడుత అక్రం యాదవ్, ఈరటి శేఖర్, ముద్దం జోగయ్య, కేతావత్ జగన్ నాయక్, బాదేపల్లి నీరంజన్, చందర్ నాయక్, జైపాల్, శ్రీను యాదవ్, మదార్, జంగయ్య, కిషన్ పాల్గొన్నారు.

# మార్నింగ్ వాక్‌లో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే కుంభం





వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో గురువారం ఉదయం మార్నింగ్ వాక్‌లో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రజల నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇంకా మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సందర్శించి అందులో ఉన్న సమస్యలను ఇన్చార్జి ఎంఈఓ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుంకోజు భాస్కర్‌ను అడిగి తెలుసుకున్నారు. ప్రహరీ గోడ ఎత్తు లేకపోవడంతో వెనుక భాగం నుండి దూకి స్కూల్‌లోకి కొందరు ప్రవేశిస్తున్నారని ప్రహరీ గోడ ఎత్తు పెంచడానికి నిధులు కావాలని ఎమ్మెల్యే దృష్టికి భాస్కర్ తీసుకెళ్లారు అదేవిధంగా పాఠశాలలోని టాయిలెట్స్ డ్రింకింగ్ వాటర్ వంటగది ఓపెన్ జిమ్ గ్రౌండ్ కూడా పరిశీలించారు. త్వరలో పాఠశాలకు కావలసిన వసతులు అన్నింటిని పూర్తి చేయిస్తానని కూడా ఎమ్మెల్యే హామీ ఇచ్చారు ఓపెన్ జిమ్ కొంత ఇబ్బందికరంగా ఉండడంతో వాటిని కూడా ఆధునికరించేందుకు చర్యలు తీసుకుంటారని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు అదేవిధంగా గత కొద్దిరోజులుగా సుంకిశాల రోడ్డు వలిగొండ వరకు నిర్మాణం జరుగుతుందో సిసి రోడ్డు పనులను పరిశీలించారు ఇంకా ఇటీవల ఆయా వార్డులలో వేసిన సిసి రోడ్లను కూడా ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి పరిశీలించారు. గ్రామంలో మిగిలిపోయిన పనులను అన్నింటిని కూడా దశలవారీగా పూర్తి చేయిస్తానని ఎమ్మెల్యే అన్నారు. ఆయన వెంట వలిగొండ పట్టణ అధ్యక్షుడు కంకల కిష్టయ్య, నాయకులు కుంభం విద్యాసాగర్ రెడ్డి, వెంకట్ పాపిరెడ్డి, పబ్బు ఉపేందర్, బోస్ బత్తిని లింగయ్య, సహదేవ్ కాసుల వెంకన్న మార్కెట్ డైరెక్టర్ రాచమల్ల తిరుపతయ్య కొండూరు సాయి బత్తిని వరుణ్ గౌడ్, రవీందర్ గౌడ్ దండ మల్లికార్జున్ పాల్గొన్నారు.

# అరుణ హత్య కేసును ఛేదించిన పోలీసులు

గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడ్ మండలం తెరాటిగూడెం గ్రామంలో మార్చి 31న జరిగిన దుప్పెల్లి అరుణ హత్య కేసును గుర్రంపోడు పోలీసులు ఛేదించారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కొండమల్లేపల్లి సీఐ డి.రాజు వెల్లడించిన వివరాల ప్రకారం.. దుప్పెల్లి అరుణ అనే మహిళను నిందితుడు తన భర్త దుప్పెల్లి కిరణ్(45)మద్యానికి బానిసై మద్యం కోసం డబ్బులు ఇవ్వమని తరచూ గొడవ పడుతూ ఉండేవాడు.పది రోజుల క్రితం గొడవపడి ఇంటి నుండి వెళ్లిపోయిన కిరణ్ మార్చి 31ఉగాది రోజున తిరిగి ఇంటికి వచ్చాడు.ఎప్పటిలాగే మద్యానికి డబ్బులు ఇవ్వమని భార్య అరుణతో గొడవ పడ్డాడు.మద్యానికి డబ్బులు ఇవ్వనని,నీ ప్రవర్తన మార్చుకోమని భార్య అరుణ తెగేసి చెప్పడంతో కోపంతో ఊగిపోయిన కిరణ్ అక్కడ ఉన్న చాకుతో అరుణ గొంతుపై బలంగా కోయడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది.నిందితుడు కిరణ్ అక్కడినుండి పారిపోయాడు.పోలీసులు మూడు బృందాలుగా ఏర్పడి గురువారం నిందితుడు కిరణ్ ను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తీసుకు వచ్చి అతని సెల్ ఫోన్, బట్టలను,చాకును స్వాధీనం చేసుకొని దేవరకొండ కోర్టుకు జ్యూడిషియల్ రిమాండ్ కు తరలించారు. నిందితుడిని పట్టుకోవడానికి కృషిచేసిన సీఐ డి రాజు,గుర్రంపోడు ఎస్సై మధు, కానిస్టేబుళ్లు కావలి నరసింహ, బెల్లి నాగరాజు,నాగార్జున రెడ్డి, సత్యనారాయణ,కిరణ్,సైదులు దేవరకొండ సబ్ డివిజనల్ ఏఎస్పీ మౌనిక అభినందించారు.




# ఐఎన్‌టి ఎస్ఓ ఫలితాల్లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రభంజనం






నల్గొండ అర్బన్, మేజర్‌న్యూస్ : నల్గొండ పట్టణంలోని శివరాంనగర్, సిద్ధార్థ కాలనీలోనీ నందుగల శ్రీ చైతన్య పాఠశాలలో ఐఎన్‌టి ఎస్ఓ ఫలితాలలో శ్రీ చైతన్య విద్యార్థులు 111 మంది వివిధ పరీక్ష ఫలితాలలో బహుమతులను గెలుచుకున్నారు. విద్యార్థులు అభినందించిన కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు శేషుబాబు మాట్లాడుతూ తమ పాఠశాలకు చెందిన పి.స్పందన ప్రథమ బహుమతి ల్యాబ్ టాప్‌ను గెలుచుకున్నారు. మిగతా విద్యార్థులు చేతి గడియారాలు బహుమతులు గెలుచుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ నాగేంద్ర, చైర్మన్ శ్రీధర్, శ్రీవిద్య, నలగొండ జోన్ డీజీఎం సుధాకర్, కోఆర్డినేటర్ ఎంఎన్ఆర్, డిన్ శేఖర్ వర్మ, సి బ్యాచ్ ఇన్చార్జ్ సాయిరెడ్డి, ప్రైమరీ, ప్రీ ప్రైమరీ ఇన్చార్జిలు సిబ్బంది, డిన్ లెవీన్ పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు అండగా ఉందని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్ అన్నారు. అజిలాపురం గ్రామానికి చెందిన కొందరు అస్వస్థతకు గురికావడంతో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చొరవతో మంజూరైన చెక్కులను గురువారం ఆయన మాజీ సర్పంచ్ దండేటికర్ అనసూయ అంజయ్య ఆధ్వర్యంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. నినావత్ వెంకటేష్ 60000, ఈశ్వర చారి 60000, ఏ.శ్రీరాములు 60000 విలువగల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నక్క శ్రీనివాస్ యాదవ్, మాజీ జడ్పీటీసీ మేతరీ యాదయ్య,మాల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జమ్ముల వెంకటేష్, గ్రామశాఖ అధ్యక్షులు ఉరిపక్క జంగయ్య, కొట్టం రమేష్, ఎలిమినేటి సతీరెడ్డి, కొట్టం శ్రీనివాస్, రామిడి వెంకట్ రెడ్డి, ఉప్పునుతుల మల్లయ్య, చిన్నమల్లయ్య, బొచ్చు సత్తయ్య, మెగవత్ గోపాల్, సిలువేరు యాదయ్య, గ్యార వెంకటేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ వన మైసమ్మను దర్శించుకున్న పలువురు ప్రముఖులు

చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం పోలేపల్లి రాంనగర్ సాగర్ హైవే పై ఉన్న శ్రీ వనమైసమ్మ దేవాలయంలో జాతర సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ పార్టీల నాయకులు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఊరే లక్ష్మణ్, మాస భాస్కర్, తక్కలపల్లి నర్సిరెడ్డి, ఆమనగల్ మాజీ మార్కెట్ చైర్మన్, కొలుకులపల్లి మాజీ సర్పంచ్ బట్టు కృష్ణారెడ్డి, నల్ల రఘుమారెడ్డి, కురుమేడు మాజీ సర్పంచ్లు ముచ్చర్ల గిరి, రాటకొండ, రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్, శ్రీనివాసరెడ్డి, జంగయ్య, ధోతి రెడ్డి, కేతావత్ కిషన్ నాయక్, విజయ్ నాయక్, ముద్దం .రవి ,రామస్వామి, కేశగొని రవీందర్ గౌడ్, వివిధ గ్రామాల మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీలు తదితరులు ఉన్నారు.